మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# తెలంగాణతో పరిపాలన ప్రజల చెంతకు..

## ●అన్ని రంగాల్లో అభివృద్ధి పరుగులు : రాష్ట్ర పర్యాటక, ఆబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్



మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్



మాట్లాడుతున్న ఎస్పీ నరసింహ

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్10, ప్రభాతవార్త:** కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో సుపరి పాలన అందించి దేశం లోనే తెలంగాన అందరికీ ఆదర్శంగా మారిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ ముందు కెళ్తుందని చెప్పారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహబూబ్‌నగర్‌లోని నూతన కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన సుపరిపాలన దినోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ వచ్చాక ఉద్యోగులకు గౌరవం పెరిగిందని, చిన్న జిల్లాలు ఏర్పడి కొత్తగా జిల్లా కలెక్టరేట్లు, కలెక్టర్లు, ఎస్పీలు ప్రజలకు అందుబాటులోకి వచ్చారని ప్రజా ప్రతినిధులకు సైతం మంచి అవకాశాలు లభించాయన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ సుపరిపాలన దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. రానున్న మూడేండ్లలో ఐటీ పార్క్‌లో 30వేల ఉద్యోగాలు రావడమే కాకుండా భవిష్యత్తులో జిల్లాకు మరిన్ని పెద్ద పెద్ద కంపెనీలు వస్తాయన్నారు. కలెక్టర్ రవినాయక్ మాట్లా డుతూ తెలంగాణ ఏర్పాటు తర్వాత సంస్కరణల ద్వారా ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువైందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ జిల్లాలో నూతనంగా ఐదు మండలాలు, ఒక మున్సిపాలిటీ, 100కు పైగా పంచాయతీలు ఏర్పాటయ్యాయన్నారు. ఎన్నో రంగాల్లో తెలంగాణ దేశవ్యాప్తంగా అవార్డులు పొందిందన్నారు. ఎస్పీ నరసింహ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు తర్వాత నూతనంగా అనేక పోలీసు స్టేషన్లు, సర్కిళ్లు పెరగడం, ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వెళ్లే దూరతగ్గడం వల్ల ప్రజలకు భద్రతను కల్పించడం సులువైందన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ సీతారామారావు, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తాసిల్దార్లు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉంది: మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,జూన్10 ప్రభాతవార్త :** సమైక్య రాష్ట్రంలో దివ్యాంగుల కష్టాలు అన్ని ఇన్ని కావని, అయినప్పటికి వారిని ఎవరిని పట్టించుకున్న పాపాన పోలేదని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.నెల నెల వచ్చే రూ. 500ల పెన్షన్ సైతం సరిగా ఇచ్చేవారు కాదని, ఆ పెన్షన్‌కై దివ్యాంగులు ఎందరితో మొరపెట్టుకున్న ధర్నాలు చేసిన ఫలితం శూన్యమని, వారిని పట్టించుకున్న నాథుడే లేరని అన్నారు. అంతేకాక వారికి ఆదరణ కరువై ఎంతోమంది దివ్యాంగులను ఇంటినుండి బయటికి వెళ్లగొట్టిన వారు ఉన్నారని, వ్యవస్థపై ఆధారపడకుండా వారంతట వారే అందరిలాగా బ్రతకాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగులకు రూ. 3 వేల పెన్షన్ ఇచ్చారని, ఇప్పుడు ఎవరు అడగకముందే దానిని రూ. 4016కు పెంచారని మంత్రి అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనం ఆవరణలో దివ్యాంగులకు పెన్షన్‌ను మరో వెయ్యి రూపాయలు పెంచినందున ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు, రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్‌ల చిత్రపటాలకు జిల్లా దివ్యాంగులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ దివ్యాంగులు సైతం సమాజంలో భాగమని, రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని, అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిచిందని అన్నారు. ఒకప్పుడు విద్యుత్ లేక, సాగునీరు లేక ఇబ్బందులు పడ్డారని, సమైక్య రాష్ట్రంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తెలంగాణలో ఇచ్చినట్లుగానే దేశవ్యాప్తంగా దివ్యాంగులకు 4016 రూపాయలను ఇవ్వాలని, అలాగే తెలంగాణ ప్రభుత్వ పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఆయన డిమాండ్



దివ్యాంగులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

చేశారు. దివ్యాంగుల భవన్ ఏర్పాటు కోసం స్థలం ఇస్తామని, అదేవిధంగా దివ్యాంగుల సమస్యలను తీరుస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా. శ్రీనివాస్‌గౌడ్‌ల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసిన దివ్యాంగులు మాట్లాడుతూ అడగకముందే తమపెన్షన్‌ను 3 వేల నుండి రూ. 4016కు పెంచిన కెసిఆర్ తమ దేవుడని, తమ బాధలను అర్థం చేసుకుని తమకు అండగా నిలబడ్డారని అన్నారు. మున్సిపల్ చైర్మన్ కెసి నరసింహులు, దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు ఎం. శ్రీనివాసులు, దివ్యాంగుల మహిళ అధ్యక్షురాలు యాదమ్మ, ఉపాధ్యక్షులు రవికుమార్, జనరల్ సెక్రెటరీ అంజయ్య, నరసింహులు, యాదయ్య, కృష్ణ, నరెందర్, శంకర్‌నాయక్, మధు ఉన్నారు.

# సాగునీటి రాకతో అన్ని వర్గాల వారికి ఉపాధి అవకాశాలు

◆ వనపర్తి జిల్లాలో అత్యధికంగా 147 రైస్‌మిల్లుల ఏర్పాటు

◆ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగి రెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూన్10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ముందుచూపుతో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యతనిచ్చి రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీటి వసతి కల్పించడంతో అన్ని వర్గాల ప్రజలకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి సింగిరెడ్డినిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం వనపర్తి మండలం కిష్టగిరి గ్రామంలో నిర్మించిన శ్రీలక్ష్మి వెంకటేశ్వర ఇండస్ట్రీస్ (రైస్‌మిల్లు) ను జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి,రైస్ మిల్లు యజమాని బాల పీర్ యాదవ్, జిల్లా రైస్‌మిల్లు అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎచ్చం పరమేష్‌శెట్టి, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వనపర్తి జిల్లాలో గొలుసుకట్టు చెరువులు,మినీ లిఫ్టుల ద్వారా ప్రతి ఎకరాకు సాగునీటి వసతి కల్పించడం వల్ల వరి ధాన్యం ఉత్పత్తి అత్యధికంగాపెరిగిందని దీంతో కూలీలు, హార్వేస్టర్లు ,హమాలీలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు



నిరుద్యోగులు రైస్ మిల్లులను స్థాపించి పారిశ్రామిక వేత్తలుగా స్థిరపడుతున్నారని,ఉమ్మడి జిల్లాలోనే అత్యధికంగా వనపర్తి జిల్లాలో 147 రైస్ మిల్లులను స్థాపించడం జరిగిందని మంత్రి తెలిపారు.ప్రభుత్వం వరి పంటకు మద్దతు ధరను రూ.2060 నుండి రూ.143క్వింటాల్‌కు పెంచిరూ.2203లకు పెంచడంతో రైతులకు కూడా కొంత గిట్టుబాటు సౌకర్యం లభించిందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటేశ్వర్‌రెడ్డి, మహేష్ యాదవ్, మహరాజ ప్రకాష్ శెట్టి, తదితరులు ఉన్నారు.



శ్రీలక్ష్మి వెంకటేశ్వర రైస్‌మిల్లును ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

# షూ వేసుకుంటే నో ఎంట్రీ..

- నేడు గ్రూప్-1 ప్రిలిమినరీ..
- నిబంధనలు కఠినతరం చేసిన సర్కార్
- మహబూబ్ నగర్‌లో పరీక్ష రాయనున్న 12,127 మంది అభ్యర్థులు
- జిల్లాలో 34 పరీక్షా కేంద్రాలు
- పకడ్బందీ చర్యలకు ఆదేశించిన కలెక్టర్ రవినాయక్, ఎస్పీ నరసింహ




**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 10, ప్రభాతవార్త:** గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకున్నది. ఆదివారం నిర్వహించే పరీక్షకు నిబంధనలను కఠినతరం చేసింది. ఈమేరకు మహబూబ్‌నగర్ కలెక్టర్ జిరవినాయక్ పరీక్ష నిర్వహణపై ఇప్పటికే సమీక్ష నిర్వహించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. బుధవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరంలో గ్రూప్-1 పరీక్షల నిర్వహణపై జిల్లా అధికారులు, లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్లతో సమావేశం నిర్వహించారు.11న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ప్రిలిమినరీ పరీక్ష జరగనున్నది. మహబూబ్‌నగర్ జిల్లాలో 12,127మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. ఇందుకుగానూ జిల్లాలో 34పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈమేరకు 34 మంది లైజన్ అధికారులు, 34 మంది చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లను నియమించారు. పరీక్ష సజావుగా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాలను అధికారులుతనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు, వైద్య ఆరోగ్య శాఖ, ఆశ, ఏఎన్ఎం, ప్రథమ చికిత్స,తాగునీరు, టాయిలెట్ సౌకర్యం మొదలగు ఏర్పాట్లు చేయాలన్నారు. బందోబస్తు చర్యలకు సంబంధించి పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ నరసింహ తెలిపారు.

**గతంలో లీక్‌అవడంతో:** గతంలో గ్రూప్ -1 పరీక్షా పత్రాలు లీక్ అవడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సారి పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకుంటున్నది. దీని కోసం ఇప్పటికే పలు దఫాలుగా సమీక్షలు నిర్వహించింది. కలెక్టర్లు, ఎస్పీలు, కమిషనర్లతో సమావేశాలు నిర్వహించి పకడ్బందీ చర్యలకు ఆదేశించింది. పరీక్షల అథారిటీ అధికారులుగా కలెక్టర్లను, చీఫ్ కో ఆర్డినేటర్లుగా సబ్ కలెక్టర్లను నియమించింది. చీఫ్ కోఆర్డినేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్‌లకు శిక్షణ ఇచ్చారు.మొత్తం 503 గ్రూప్-1 పోస్టులకు సంబంధించి గతేడాది ఏప్రిల్ 26న నోటిఫికేషన్ జారీచేయగా, అక్టోబర్16న పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. కాగా పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ అయిన కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా గతంలో అప్లికేషన్ చేసుకున్న వారందరికీ మళ్లీ పరీక్ష రాసే అవకాశం కల్పించింది.

**ఇవీ నిబంధనలు..**

- ప్రతి కేంద్రం వద్ద సీసీ కెమెరా నిఘా ఏర్పాటు చేయాలి.
- ఆదివారం ఉదయం 8.30గంటల నుంచి 10.15 గంటల వరకు అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలి.
- అభ్యర్థులు ఉదయం 8గంటల వరకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి.
- బూట్లు కాకుండా చెప్పులుధరించి పరీక్షకు హాజరుకావాలన్నారు.
- బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయనున్నారు.
- జంబ్లింగ్ విధానంలో ప్రశ్నలు రూపొందించారు.
- పరీక్షకు 15రోజుల ముందే నమూనా పత్రాన్ని వెబ్‌సైట్‌లో ఉంచారు.
- హాల్ టికెట్‌లో ఫొటో సరిగా లేకపోతే అభ్యర్థులు ఇబ్బందులు పడకుండా, అభ్యర్థులు మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలను గజిటెడ్ అధికారులతో సంతకం చేయించి తీసుకురావాలి.

## పెద్దపులి సంచారంతో భయాందోళనలో రైతన్నలు



**అచ్చంపేట, జూన్ 10 ప్రభాతవార్త:** నల్లమల్ల ప్రాంతంలోని అమ్రాబాద్ మండలం వటవర్లపల్లి గ్రామ సమీపంలో పెద్దపులి సంచారం చేస్తూ ఆవుల మందపై దాడి చేసి ఆవును చంపిన సంఘటన ఇటీవల చోటు చేసుకుంది. వ్యవసాయ పొలాల్లో పనుల నిమిత్తం వెళ్లిన రైతన్నలకు పెద్దపులి సంచరిస్తూ కనిపించడం వల్ల వ్యవసాయ పొలాలకు వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నారు. అమ్రాబాద్ ఎఫ్‌డీఓ పెట్రోలింగ్ వాహనానికి పెద్దపులి అడ్డు రావడంతో అధికారులు కూడా భయాందోళనకు గురవుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. వన్య ప్రాణుల నుంచి జాగ్రత్తగా ఉండాలని అటవీశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

# సుపరిపాలన అందజేసిన తెలంగాణ ప్రభుత్వం

## ●గద్వాల జడ్పీ చైర్‌పర్సన్ సరిత

**గద్వాల ప్రతినిధి,జూన్ 10 ప్రభాతవార్త:** తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి తెలంగాణలో గ్రామ గ్రామాన సుపరిపాలన అందజేస్తున్నట్లు జడ్పీ చైర్‌పర్సన్ సరిత అన్నారు. శనివారం సిఎన్జీ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సుపరిపాలన దినోత్సవం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా సరిత మాట్లాడుతూ గతంలో పది జిల్లాలుగా ఉన్న తెలంగాణను 33 జిల్లాలుగా ఏర్పాటు చేసుకుని తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చుకుని ప్రజల వద్దకు పాలన తెలంగాణ ముఖ్యమంత్రి తీసుకు వచ్చినట్లు తెలిపారు. జిల్లా కేంద్రాలలో కలెక్టర్ కార్యాలయాలు, ఎస్పీ కార్యాలయాలు నిర్మించుకుని ప్రజలకు మరింత సేవలు చేరువైనట్లు తెలిపారు.రాజధానిలో నూతన సెక్రెటేరియట్ ఏర్పాటు చేసి దానికి డా.బిఆర్ అంబేద్కర్ పేరుపెట్టిముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖ దగ్గర ఉండడం వలన పరిపాలన మరింత సులువుగా ఉండి ప్రజలకు సమస్యలు తీరతాయని అన్నారు. గద్వాల జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలను ఈ నెల 12న ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్నందున హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగస్తుల సహాయ సహకారాలు ఉంటే ప్రభుత్వం మరింత ప్రజల దగ్గరకు చేరుతుందని అన్నారు. వివిధ శాఖల నుండి ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఉద్యోగులు కృషి చేసి జిల్లాలో మరింత అభివృద్ధి చేస్తారని ఆమె కోరారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ రాష్ట్రం



మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ సరిత

ఏర్పడినప్పటి నుండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల సంక్షేమం కొరకు తీసుకురావడం జరిగిందన్నారు. సంక్షేమ ఫలాల ఫలితం దశాబ్ది ఉత్సవాలలో విజయాలుగా చెప్పుకుంటున్నామని అన్నారు. ఇంటింటికి త్రాగు నీరు,సాగు విస్తీర్ణం పెరగడం, హెల్త్ పారామీటర్స్ ఇంప్రూవ్ కావడం ఇవన్ని చూస్తున్నామని తెలిపారు. నేడు 21 రోజులపాటు ఆయా శాఖలు సాధించిన ప్రగతిని తెలుసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా జూన్ 8న రైతు పండుగలు, చెరువుల దగ్గర పండగలు జరుపుకున్నామని అన్నారు ఈ కార్యక్రమాలకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, రైతులు, అధికారులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొని జరుపుకోవాలని హర్షించదగ్గ విషయమని అన్నారు. సుపరిపాలన గురించి మాట్లాడుతున్నామంటే ఉద్యోగులు అంకితభావంతో పనిచేసే జిల్లాను ముందుకు తీసుకురావాలన్నారు. ఉద్యోగుల అనుభవం, వారి నైపుణ్యతను బట్టి ప్రజల సమస్యలు పరిష్కరించే దశగా పని చేయాలన్నారు. తమ సమస్యలు ఏ అధికారి దగ్గరికి వెళితే పరిష్కారం అవుతాయో ప్రజలు తెలుసుకునే రీతిలో ఉద్యోగులు పని చేయాలన్నారు. సమస్యతో వచ్చిన వ్యక్తులకు మీరు పరిష్కరించే విధంగా పని చేయాలని, ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్నందున మాత్రమే మీకు అవకాశం ఉన్నదని తెలిపారు. ఈనెల 12న ఐడిఓసి భవనం ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రారంభిస్తున్నందున ఇకనుండి అందరం ఒకేచోట ఉండి పని చేస్తామని అధికారులకు అభినందనలు తెలిపారు. బాలభవన్ విద్యార్థులు నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్డీఓ రాములు, వడ్డేపల్లి మున్సిపల్ చైర్మన్ అరుణ, ఎస్ఈ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, తహసిల్దార్‌లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

## నేటి కవి సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్10 ప్రభాతవార్త:** తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 11న నిర్వహించే సాహిత్య దినోత్సవం వేడుకలు కవి సమ్మేళనం కార్యక్రమంలో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. కవి సమ్మేళనం కార్యక్రమం ఇంతకు ముందు అనుకున్నట్లు సహకార సంఘం సమావేశ మందిరంలో కాకుండా నూతనంగా ఏర్పాటు చేసిన సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు.ఈ మార్పును కవులు,కళాకారులు గమనించాలని తెలియజేశారు.ఈ మార్పును కవులు, కళాకారులను గమనించాలని తెలియజేశారు. కవులకు శాలువా,మెమెంటో, ప్రశంస పత్రంతో పాటు ఒక్కో కవికి రూ.1116ల పారితోషికం అందజేసి సన్మానించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.కవులు తమ కుటుంబ సభ్యులతో కలిసి రావాలన్నారు. సాహిత్య దినోత్సవ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## గ్రూప్-1 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి : జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 10 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆదివారం నిర్వహించే గ్రూప్-1 పరీక్షకు పకడ్బంది ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ శనివారం సాయంత్రం పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తున్నామని, 5130 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో 11, అచ్చంపేటలో3, కల్వకుర్తిలో 5 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి,జూన్10 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం, గద్వాల టౌన్ గద్వాల మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా మాస్టర్ వికాస్ తండ్రి జగదీష్‌కు (చికిత్స నిమిత్తం) రూ. 70 వేల చెక్కును, కేశవ్‌చారి తండ్రి శేషన్నకు రూ.60 వేలు, బీచుపల్లి తండ్రి వెంకటన్నకు రూ 16 వేలు, పెద్దబీచుపల్లి తండ్రి లక్ష్మన్నకు (చికిత్స) నిమిత్తం11 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఆరోగ్య పరిస్థితి బాగోలేక ఆసుపత్రిలో ఖర్చుపెట్టిన వాటికి సంబంధించిన బిల్లులను సీఎం సహాయనిధికి పంపితే సీఎం సహాయం కింద నమోదు చేసుకున్న వారికి లబ్దిదారులకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందజేయడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎంపిపి ప్రతాప్‌గౌడ్,కౌన్సిలర్ కృష్ణ, వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ నారాయణ, బిఆర్ఎస్ పార్టీ శ్రీనివాస్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మధు,వీరేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

## ప్రజల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుంది : జడ్పీ చైర్‌పర్సన్ వనజమ్మ

**నారాయణపేట ప్రతినిధి,జూన్ 10 ప్రభాతవార్త:** పరిపాలన విస్తరించి ప్రజల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం పని చేస్తున్నదని నారాయణపేట జడ్పీ చైర్‌పర్సన్ వనజమ్మ అన్నారు. శనివారం స్కిల్ సెంటర్ డిఆర్‌డిఎ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సుపరిపాలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎస్పీ వెంకటేశ్వర్లుతో కలిసి జిల్లా ప్రగతి నివేదిక పుస్తక ఆవిష్కరణ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో నారాయణపేట జిల్లాగా మారిందని అలాగే నాలుగు కొత్త మండలాలు వెలిశాయన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామాలు మరింత అభివృద్ధి చెందాయని వీటిలో అధికారులు బాగా పని చేశారని అన్నారు. జిల్లా అభివృద్ధికి అధికారులు ఇంకా కృషి చేయాలని ఆమె కోరారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రజల దగ్గరికి పరిపాలన నిర్వహించి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు.నారాయణపేట జిల్లాలో ప్రజలకు సుపరిపాలన అందించే విధంగా తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తున్నదని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న ఈ ప్రాంతం జిల్లాగా తండాలు గ్రామ పంచాయతీలు కావడం ఇవన్ని సుపరిపాలనలో భాగమని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అధికారుల కృషి ఫలితంగా జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. కొన్ని కార్యాలయాల్లో సిబ్బంది తక్కువగా ఉన్నఅధికారులు కృషి ఫలితంగాజిల్లా ముందుకు పోతుందని కలెక్టర్ తెలుపుతూ అధికారులను అభినందించారు. జిల్లా అభివృద్ధిలో అధికారులు కృషి చేయాలన్నారు. ఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నారాయణపేట వెనుకబడిన జిల్లా అయినా ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న జిల్లాగా అధికారులు పరిపాలన రంగంలో ప్రతి ఉద్యోగి సహకారం అందించి ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. రైతుభీమా రెండు రోజుల్లో ఇస్తున్నామని, సమ్మర్ క్యాంపులు ఆపేస్తున్నామని నేషనల్ లెవల్‌లో జి. 20 వాళ్లు నారాయణపేట జిల్లాకు వస్తున్నారు. జిల్లాలో శాంతి పరిరక్షణ కొరకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని జిల్లాలో 11 పోలీస్ స్టేషన్లలో సుపరిపాలన దిశగా పని చేస్తుందన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, మున్సిపల్ చైర్మన్ అనసూయ, మార్కెట్ కమిటి చైర్మన్ జ్యోతి,జడ్పీటిసిలు, ఎంపిపిలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించాలి

**● నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**నారాయణపేట ప్రతినిధి,జూన్ 10 ప్రభాతవార్త :** జిల్లాలో 11వ తేదీన గ్రూప్‌వన్ పరీక్షలు పకడ్బందీగా నిర్వ హించాలని జిల్లా ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లుతో కలిసి శనివారం ఉదయం పరీక్షా కేంద్రాల తనిఖీ సందర్భంగా అన్నారు. జిల్లాలో మొత్తం 7 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని వాటిలో ద్వారక సెంట్రల్ స్కూల్, చిట్టెం నర్సిరెడ్డి మెమో రియల్ డిగ్రీ కళాశాలలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రా లలో మౌలిక సదుపాయాలపై కేంద్రంలో తిరిగి పరిశీలిం చారు. పరీక్ష కేంద్రాల్లో నెంబరింగ్‌లను వేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. కేంద్రాలలో దూరాన్ని పాటిస్తూ పరీక్షలు నిర్వహించే చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రాల బైట పటిష్ట భద్రతలను ఏర్పాటు చేయాలనిఎస్పీకి సూచించారు.వ్రాయడానికి వచ్చినవారిని తనిఖీచేసి పరీక్ష కేంద్రాలలో అనుమతులు ఇవ్వాలన్నారు. జిల్లాలో మొత్తం 2131 మంది అభ్యర్థులు సరైన సమయంలో పరీక్ష కేంద్రానికి చేరుకొనేటట్లు తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, సిఐ రవిబాబు, ఎస్సై సురేష్‌గౌడ్ ఉన్నారు.



పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్

# బీఆర్ఎస్ పార్టీని రాష్ట్రం నుండి తరిమికొడతాం!

**● రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ విద్యార్థి విభాగం అధ్యక్షుడు బల్మూరి వెంకట్**



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ విద్యార్థి విభాగం అధ్యక్షుడు బల్మూరి వెంకట్

**వనపర్తి టౌన్, జూన్10, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ నాయకులు విద్యార్థులను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరు వెంకట్ శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి విద్యార్థులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలను స్థానిక బీఆర్ఎస్ నాయకులకు తెలియజేసినప్పటికీ వారు ఆసమస్యలను పరిష్కరించకపోవడమే కాక విద్యార్థులను అణచివేసే ధోరణి అవలంభిస్తున్నారన్నారు. ఆ విద్యార్థులకు ఎన్ఎస్‌యుఐ అండగా ఉంటుందన్నారు. విద్యార్థులకు ఒక సంస్థాగత స్థానం కల్పించి వారు కూడా మా కుటుంబంలో ఒకరిగా చూస్తు వారి సమస్యలను మా సమస్యల పరిగణించి విద్యార్థులకు మేము అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్, టెట్ విడుదల, టీఎస్‌పీఎస్సీ లీకేజీ, కార్పొరేట్ సంస్థలతో తల్లిదండ్రులను పీడించడం, ఇలా అన్నిటిపై మేము పోరాటం చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండల స్థాయిలో ఒక హెల్ప్ లైన్ నంబర్ ఏర్పాటు చేసి ఈహెల్ప్ లైన్ నంబర్‌లో ఎక్కడ ఏ విద్యార్థి, ఏ నిరుద్యోగి సమస్యలు ఎదుర్కొన్న స్థానికంగా ఉన్న మా మండల పార్టీ నాయకుడికి ఫోన్ చేసి సమస్యలు వివరించినా 24 గంటల పరిధిలో ప్రతి సమస్యను మేము పరిష్కరించలేకపోవచ్చు , ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ఎన్ఎస్‌యుఐ పని చేస్తుందని ఆయన అన్నారు. ఈనెల 18వ తేదీలోపు వనపర్తి జిల్లాలో పూర్తిస్థాయిలో అన్ని కమిటీలను పూర్తి చేస్తామన్నారు. రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ సంబంధించి ఎవరు అత్యధికంగా రిజిస్ట్రేషన్స్ చేపడతారో ఆ రిజిస్ట్రేషన్ సంఖ్య బలాన్ని బట్టి పదవులను కూడా అధికారికంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలంగాణ కోసం క్రియాశీలకంగా ఎంతో పోరాటం చేసిన మాజీ మంత్రి చిన్నారెడ్డి మరి ఎంతో మంది అమరవీరుల కుటుంబాలను విస్మరించి తెలంగాణ ద్రోహులైన వారికి నేడు బీఆర్ఎస్ పార్టీ పదవులు ఇవ్వడం జరిగిందని ఆయన ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి చిన్నారెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, అడ్వకేట్ కిరణ్ కుమార్, నాయకులు రోహిత్ , ఎన్ఎస్‌యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసీ చెక్కు అందజేత



బాధితురాలికి ఎల్ఓసీ చెక్కు అందజేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 10 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ మండలంలోని శ్రీపురం గ్రామానికి చెందిన జంగేంద్రమ్మ ఇటీవల చెరుకు మిషన్‌లో చేయి పడి తీవ్రంగా గాయపడ్డారు. వారి కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వల్ల మెరుగైన వైద్య చికిత్స చేయించుకోలేని పరిస్థితుల్లో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన జంగేంద్రమ్మకు మెరుగైన వైద్యం చేయించుకోవడానికి రూ.1లక్ష ఎల్ఓసీ చెక్కును సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఎమ్మెల్యే మంజూరు చేయించి శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. గతంలో రూ.1.25లక్షల చెక్కు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## మహేంద్రనాథ్ ఆశయ స్ఫూర్తిని కొనసాగించాలి



**అచ్చంపేట, జూన్ 10 ప్రభాతవార్త:** స్వర్గీయ మాజీ మంత్రి మహేంద్రనాథ్ ఆశయన స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కొనసాగించాలని ఎంపీ రాములు పేర్కొన్నారు. మహేంద్రనాథ్ జయంతిని పురస్కరించుకొని ఎంపీ రాములు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి దోహదం చేశారని, ఆయన అడుగు జాడల్లో నడిచి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేసుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ వికలాంగులకు రూ.1000 పెంచడం సంతోషకరమని, వికలాంగులతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలా భిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

## మంత్రి కేటీఆర్‌ను కలిసిన జంగిలి యాదగిరి



**వెల్దండ, జూన్ 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు కల్వకుంట్ల తారకరామారావును బీఆర్ఎస్ పార్టీ యూత్‌వింగ్ అధ్యక్షులు జంగిలి యాద గిరి శనివారం హైటెక్స్ నోవాటెల్‌లో మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి పుల కుండిని బహుకరించారు. జంగిలి యాదగిరి జన్మదినాన్ని పురస్కరించుకొని మంత్రి కేటీఆర్‌ను కలిసి ఆశీర్వచనాలు తీసుకున్నారు.

## ఎస్సీగా పదోన్నతి పొందిన శ్రీనివాసులుకు అభినందనల వెల్లువ



**వెల్దండ, జూన్10, ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి సుపరిచితులైన శ్రీనివాసులు భూపాలపల్లి ఎస్సీగా విధులు నిర్వర్తిస్తున్నారు. రాష్ట్ర ప్రభు త్వం పదోన్నతులు కల్పించడంతో శ్రీనివాసులు ఎస్పీగా పదోన్నతి పొందడంతో మండలంలోని ప్రజా ప్రతినిధులు, మిత్రులు అభినందనలు తెలియ జేశారు. వెల్దండ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తర గతిని పూర్తి చేసిన శ్రీనివాసులునేడు ఎస్పీగా పదోన్నతి పొందడంతో మండలవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మోకాళ్ల ఆపరేషన్‌కు రూ.2లక్షల ఎల్ఓసీ అందజేత



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్10, ప్రభాతవార్త:** బిజినపల్లి మండలంలోని లట్టుపల్లి గ్రామానికి చెందిన అనంతరెడ్డి మోకాళ్ల సమస్యతో బాధపడుతున్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల మెరుగైన వైద్య చికిత్స చేయించుకోలేని పరిస్థితుల్లో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకొని రావడంతో స్పందించిన ఎమ్మెల్యే అనంతరెడ్డి చికిత్సకు రూ.2లక్షల ఎల్ఓసీని సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరు చేయించి శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## వృద్ధులకు అండగా నిలుద్దాం..!



నిత్యావసర సరుకులు, బియ్యం పంపిణీ చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జూన్10 ప్రభాతవార్త:** కుటుంబ సభ్యుల, అయిన వారి అభిమానానికి దూరమై వృద్ధాశ్రమంలో ఉంటున్న వృద్ధులకు ప్రతి ఒక్కరు అండగా నిలువాలని లయన్స్‌క్లబ్ కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు లయన్స్‌క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. వెల్దండకు చెందిన పూరి వజ్రలింగం జన్మదినాన్ని పురస్కరించుకొని వారి కుమారుడు భరత్, లావణ్య దంపతుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ వృద్ధులకు సేవలందించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి దుగ్గి వెంకటేష్, మెంబర్‌షిప్ కమిటీ చైర్మన్ గుబ్బ కిషన్, గందే శ్రీధర్, తర్నికల్ శ్రీనివాస్, దాతలు తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన జడ్పీటీసీ

**అడ్డాకుల, జూన్10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కందూరు గ్రామానికి చెందిన బాలన్న సతీమణి వెంకటమ్మ చాలా రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న రాత్రి తుది శ్వాస విడిచారు. స్థానికుల నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి మృతురాలు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. జడ్పీటీసీ సూచన మేరకు అడ్డాకుల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ నాయకులు మృతురాలి ఇంటికి వెళ్లి సంతాపం తెలిపి మృతురాలి పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం రూ.10వేలు అందజేశారు. నివాళులర్పించిన వారిలో కందూరు దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, రాములు యాదవ్, మాసన్న, మన్యంకొండ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న నాయకులు

## బాలకార్మిక నిర్మూలన అందరి బాధ్యత

**- జడ్పీటీసీ కేసిరెడ్డి వెంకటరమణమ్మ**

**చిన్నంబావి, జూన్10, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బాల కార్మిక నిర్మూలన అందరి బాధ్యత అని శ్రామిక వికాస కేంద్రం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం వారోత్సవాలలో భాగంగా బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ అవగాహన కార్యక్రమాల కరపత్రాలు జడ్పీటీసీ కేసిరెడ్డి వెంకటరమణమ్మ, తహసీల్దార్ ఘన్సీరామ్ నాయక్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ వెంకటరమణమ్మ మాట్లాడుతూ... బాల కార్మిక నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇందుకు తల్లిదండ్రులు, గ్రామస్తుల సహకారం కావాలని నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి ప్రతి విద్యార్థి బడి మానివేయకుండా సక్రమంగా పాఠశాలకు వెళ్లి విద్యను అభ్యసించి మంచి భవిష్యత్ పొందాలని ఆకాంక్షించారు. అనంతరం మండలంలోని అమ్మాయిపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం దగ్గర అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రామిక వికాస కేంద్రం మండల కోఆర్డినేటర్ మీసాల మహేష్ మాట్లాడుతూ...



:ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవ అవగాహన కార్యక్రమాల కరపత్రాలు విడుదల చేస్తున్న జడ్పీటీసీ కేసిరెడ్డి వెంకటరమణమ్మ



ప్రపంచబాల కార్మిక వ్యతిరేక దినోత్సవంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బాల కార్మికులు మారడానికి తల్లిదండ్రుల పేదరికం , నిరుద్యోగం నిరక్షరాస్యత కారణంగానే బాలకార్మికులుగా మారుతున్నారు. కనీస అవసరాలకు సరిపడా ఆదాయం దొరకని కారణం చేతనే కుటుంబాలు తమ పిల్లలను వివిధ రకాల పనులకు మరి ముఖ్యంగా వ్యవసాయ పనులకు తీసుకెళ్తున్నారు.పిల్లలు కనీసం ప్రాథమిక విద్యను కూడా పూర్తి చేయకుండానే బాలకార్మికులుగా మారుతున్నారన్నారు. దీంతో వారు పోషకాహార లోపం, శారీరక ఎదుగుదల సరిగా లేకపోవడం ముఖ్యంగా మండలంలో ఉన్నత విద్య అందుబాటులో లేని కారణం చేత పిల్లలు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేని పరిస్థితిలో కూడా డ్రాప్ అవుట్‌గా మారి బాల్య వివాహాలకు దారితీస్తుందని, కావునా ప్రభుత్వాలు స్పందించి ఇప్పటికైనా మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి వారికి అందుబాటులో ఉన్నత విద్యను అందించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిన్నారెడ్డి, అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ రామస్వామి, సింగిల్‌విండో డైరెక్టర్ దేగ శేఖర్, శ్రామిక వికాస కేంద్రం సిబ్బంది హైమావతి, సుమతి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట అభివృద్ధి ప్రదాతకు నివాళులు

**-అచ్చంపేట బీజేపీ నియోజకవర్గ నేత దేవినేని సతీష్‌మాదిగ**

**అచ్చంపేట, జూన్ 10 ప్రభాతవార్త:** స్వర్గీయ మహేంద్రనాథ్ జయంతిని పురస్కరించుకొని శనివారం ఆయన విగ్రహానికి అచ్చంపేట బీజేపీ నియోజకవర్గ నేత దేవినేని సతీష్‌మాదిగ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట ఎమ్మెల్యేగా గెలుపొంది నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ఆయన పేర్కొన్నారు. గిరిజన, చెంచు, ఆదివాసి,ఎరుకలి జాతుల వారికి ఈ ప్రాంతంలో జీవనం కొనసాగించడానికివిద్యను అందించేందుకు గురుకులాలను ఏర్పాటు చేయించారన్నారు.ఐటీడీఎ, మాడా కార్యాలయాలను మున్ననూర్‌లో ఏర్పాటు చేయించి ఈ ప్రాంత ప్రజలకు విద్యను అందించేందుకు కృషి చేశారని కొనియాడారు. దళిత, పీడిత వర్గాల అభివృద్ధికి డిగ్రీ, ఇంటర్మీడియట్ కళాశాలలు, వివిధ రంగాల్లో అభివృద్ధి చేందుందుకు తీర్చిదిద్దారని ఆయన పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో మహేంద్రనాథ్ స్ఫూర్తితో ముందుకు సాగుతూ ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పేర్కొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ పథకాలు దేశ ప్రజల అభివృద్ధి కోసమే

**-బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వై.శేఖర్‌రెడ్డి**

**వెల్దండ, జూన్10, ప్రభాతవార్త:** ప్రధాని మోడీ 9 సంవత్సరాల పాలనలో దేశ ప్రజలందరి ప్రయోజనాల కోసం వినూత్నమైన పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేసి ప్రపంచ స్థాయిలోనే భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలిపారని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వై.శేఖర్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సుకన్య సమృద్ధి యోజన, అయిష్మాన్‌భారత్, ప్రమాద లాంటి భీమా పథకాలను తీసుకొచ్చారని,రైతన్నకు మద్దతు ధర 10శాతం పెంచారని తెలిపారు. బీజేపీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ నెల 1వ తేదీ నుంచి 22వ తేదీ వరకు పార్లమెంట్, నియోజకవర్గ, మండలాల్లో సమావేశాలునిర్వహిస్తున్నట్లు,ఈ నెల 16న విశిష్ట వ్యక్తులతో సమాచారం, 20న బీజేపీ మోర్చల సమావేశం, 21న మండల స్థాయిలో యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు, శక్తి కేంద్రాల ద్వారా ప్రధాని మోడీ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లి ప్రజలకు వివరిస్తామని, కార్యక్రమాన్ని బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవతం చేయాలన్నారు.సమావేశంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు తుమ్మేటి వెంకట్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ ధ్యాప వెంకట్‌రెడ్డి, డైరెక్టర్ రాజేందర్‌రెడ్డి, దళిత మోర్చ నాయకులు పెద్దయ్యతో పాటు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వై.శేఖర్‌రెడ్డి

## ఆడబిడ్డ పెండ్లికి అభిమన్యురెడ్డి ఆర్థిక చేయూత

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 10, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ యువనేత. ఎంపీటీసీ చించోడ్ అభిమన్యురెడ్డి ఆడబిడ్డ పెండ్లికి సొంత అన్నలా ఆదుకుంటూ తనవంతుగా ఆర్థికసాయం అందిస్తూ భరోసానిస్తున్నాడు. ఇందులో భాగంగా శనివారం అభిమన్యురెడ్డి రాజాపూర్ మండలం సింగమ్మగూడా తండాపంచాయతీ పరిధిలోని రాయికుంట తండాకు చెందిన సభావత్ రాములు నాయక్ కూతురుస్వప్న వివాహానికి రూ.10వేల ఆర్థికసాయం ప్రకటించారు. ఈమేరకు అభిమన్యు యువసేన సభ్యులు వివాహ వేదిక వద్దకు చేరుకొని రూ.10వేల నగదు అందజేశారు.కార్యక్రమంలో సర్పంచ్ చాంద్ నర్సింహా నాయక్, ఉప సర్పంచ్ దస్రు నాయక్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రంజిత్‌నాయక్, రఘునాయక్, మోహన్‌నాయక్, రమేశ్‌నాయక్, వినద్ పాల్గొన్నారు. అదేవిధంగా రాజాపూర్ మండలం తిర్మలాపూర్ గ్రామపంచాయతీలోని నర్సంపల్లి తండాకు చెందిన కేతావత్ రాందాస్ నాయక్ కూతురు మస్రు ( శ్రావణి)పెండ్లికి రూ.10వేల ఆర్థికసాయం ప్రకటించగా యువసేన సభ్యులు పెండ్లి మండపానికి వెళ్లి నగదు అందజేశారు. కార్య క్రమంలో సంతోష్ నాయక్,నర్సంపల్లి తండా ప్రెసిడెంట్ రాజారామ్ నాయక్, భాస్కర్ నాయక్, ఠాగూర్‌నాయక్,రూప్సింగ్,రవి,రాహుల్. నవీన్ రాజు నాయక్‌లు పాల్గొన్నారు.



శ్రావణికి రూ.10వేల నగదు అందజేస్తున్న అభిమన్యు యువసేన సభ్యులు

## రైతులు అధీకృత డీలర్లనుండే విత్తనాలు కొనుగోలు చేయాలి

**- మండల వ్యవసాయాధికారి రాజేందర్‌అగర్వాల్**



**దేవరకద్ర, జూన్ 10 ప్రభాతవార్త:** దేవరకద్ర,కౌకుంట్ల మండలాలకు చెందిన రైతులు అధీకృత డీలర్లనుండే విత్తనాలు కొనుగోలు చేయాలని మండల వ్యవసాయాధికారి రాజేందర్‌అగర్వాల్ సూచించారు.దేవరకద్రలో శనివారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని పేర్కొన్నారు.అలాగే రాత్రి పూట గ్రామాలలో తిరిగి అమ్మేవారి నుండి ఎట్టి పరిస్థితులలో విత్తనాలు కొనుగోలు చేయరాదన్నారు.రైతులు చేసిన కొనుగోళ్ళకు బిల్లు లేదా రశీదులను తప్పక తీసుకోవాలన్నారు.పంట రకం,పరిమాణం,ధర,లాట్ నెంబరు తదితర విషయాలు ఆ బిల్లులో ఉండేలా చూడాలన్నారు.పత్తి విత్తనాలు దక్షిణ మండలానికి నోటిఫై చేయబడినదో లేదో..ప్యాకెట్‌ను తనఖీ చేసి నిర్ధారించుకోవాలన్నారు.బిల్లుపై డీలర్ల సంతకం మరియు రైతు సంతకం తప్పనిసరిగా ఉండేటట్లు పరిచూసుకోవాలన్నారు.నకిలీ విత్తనాలు అనగా విత్తనాలకు అధీకృత మూలం లేనివి,నిర్దేశించిన విత్తనోత్పత్తి పద్ధతులు మరియు సూచించిన విత్తన ప్రమాణాల ప్రకారం ఉత్తత్తి చేయబడనివి అందువల్ల పంట దిగుబడి సరిగా ఉండరాదన్నారు.పంట చివరి వరకు విత్తనాలు కొనుగోలు చేసిన రశీదులు,విత్తన సంచులు లేదా ప్యాకెట్‌ను బద్రపరుచుకోవాలన్నారు.కావున రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని విత్తనాల కొనుగోలువిషయంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయాధికారి రాజేందర్‌అగర్వాల్ సూచించారు.

## 32వ రోజుకు చేరిన రిలే దీక్షలు

**ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం: కోటకొండ మండల జెఏసి కో కన్వీనర్ కాశీనాథ్**

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 10 ప్రభాతవార్త:** నారాయణపేట మండలం పెద్ద గ్రామమైన కోటకొండను మండల కేంద్రంగా ప్రకటించాలని గత 30 రోజులుగా రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి స్పందించకపోవడం అంటే ఈ చుట్టుపక్కల ప్రజా ఆకాంక్షలను, ప్రజల కోరికలను పాలకులు నెరవేరుస్తున్నారో అర్థం అవుతుందన్నారు. ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అనుకుంటే నారాయణపేట నియోజకవర్గంలో మూడు మండలాలను ప్రకటించవచ్చు. కాని ఆయన ఇవేవీ పట్టించుకోకుండా ఏదో తెలంగాణ అభివృద్ధి చేశాం అని చెప్పుకుంటూ దశాబ్ది ఉత్సవాల పేరుతో చుట్టుపక్కల ప్రజల ఆకాంక్షలను, కోరికలను పట్టించుకోకుండా వ్యవహరించడం అంటే ఆ ప్రజానీకాన్ని మోసం చేయడమే అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్త మండలాల ఏర్పాట్ల ప్రక్రియలో ఎక్కడ తీర్మాణాలు చేసుకున్నట్లుగా లేదు. కానీ మన ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మండలాలు కావలంటే తీర్మాణాలు తీసుకురావాలని కొత్త మెలికలు పెడుతున్నారు. కానీ మండలాలు ఏర్పడిన ఎక్కడ కూడఇలాంటి మెలికలులేవు. ఇక్కడ మాత్రంఈయన కొత్త మెలికలు పెడుతున్నారు. కొడంగల్ ఎమ్మెల్యే రెండు మండలాలను ఏర్పాటు చేస్తున్నారు.పక్కన ఎమ్మెల్యే కూడా ఒక మండలం ఏర్పాటు చేసుకున్నారు.కానీ మన ఎమ్మెల్యే మాత్రం ఇక్కడ అన్ని అర్హతలు ఉన్న గ్రామాలను మండలాలుగా ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ దీక్షలో మండల కో కన్వీనర్ ఎడ్ల రాజు,ప్రవీణ్, బాలప్ప,నరసింహులు,వెంకట్‌రాములు, లక్ష్మారెడ్డి, సలీం, హాజీ,భీమేష్, మంగలి హనుమంతు, తిరుపతినాయక్ టీచర్, ఇస్మాయిల్, 22 మంది విద్యార్థులు కూర్చున్నారు.

## పింఛన్ పెంపు పట్ల హర్షం

**గద్వాల ప్రతినిధి, జూన్ 10 ప్రభాతవార్త:** దివ్యాంగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు వేయి పెంచడం పట్ల జోగులాంబ గద్వాల జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాబు, చంటి హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఏ ప్రభుత్వాలు తమను పట్టించుకోలేదని ముఖ్యమంత్రి చంద్రశేఖంరావు ఆధ్వర్యంలో పింఛన్ మూడుసార్లు పెంచడం జరిగిందన్నారు. వికలాంగుల సంక్షేమ సంఘం తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఈత కొడుతూ మునిగి మరణించిన ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షలు ఉదార చెల్లింపు

**గద్వాల ప్రతినిధి, జూన్ 10 ప్రభాతవార్త:** ఈనెల 5న కృష్ణానదిలో ఈత కొడుతూ మునిగి మరణించిన రెండు కుటుంబాలకు చెందిన వారికి అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక కుటుంబానికి రూ. 10 లక్షల చొప్పున రెండు కుటుంబాలకు మొత్తం రూ. 20 లక్షల ఉదార చెల్లింపు, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ద్వారా సంబంధిత కుటుంబాలకు ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు. మానవపాడు మండలం, పల్లెపాడు గ్రామంలో కృష్ణానదిలో ఈతకొడుతూ మరణించిన సమీర్ తండ్రి ఇస్మాయిల్, ఆఫ్రిన్ తండ్రి ఇబ్రహీం, రియాన్ తండ్రి నవసేన కుటుంబాలకు ఉదార చెల్లింపు (ఎక్స్‌గ్రేషియా) ఇవ్వనున్నట్లు తెలిపారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



**అడ్డాకుల, జూన్10, ప్రభాతవార్త:** దివ్యాంగుల జీవితాలతో వెలుగులు నింపుతు దివానయంగులైన వికలాంగుల జీవితాలకు ఆసరాగా నిలుస్తు వెలుగులు నింపే ఒదుకే ముఖ్యమంత్రి కేసీఆర్ 3116 రూపాయలు ఉన్న పెన్షన్‌ను 4116 రూపాయలు పెంచుతు తీసుకున్న నిర్ణయానికి అడ్డాకల్ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో దివ్యాంగులకు పెన్షన్ పెంచినందుకు వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ నాగార్జున రెడ్డి, మండల నాయకులు హాజరై సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగాఎంపీపీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ... వికలాంగులకు పెన్షన్ పెంచి వారి జీవితాలలో మనోధైర్యం పెంపొం దిస్తు వికలాంగుల జీవితాలకు తోడుగా నిలిచిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు మద్దూరి చంద్ర మోహన్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఖాజా గోరి, కందూరు దేవస్థానం కమిటీ చైర్మన్ రమేష్‌గౌడ్, గ్రామరైతు కోఆర్డినేటర్ బొడ్డు రమేష్, యువకులు కుమ్మరి శ్రీను, వెంకటేష్, మనోహర్, రమేష్ మండలంలోని దివ్యాంగులు రాజు, అంజనమ్మ, మణెమ్మ, వెంకటన్న, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

**దేవరకద్ర జూన్ 10 ప్రభాతవార్త:** దేవరకద్రలో శనివారం ముఖ్యమంత్రి చిత్రపటానికి వికలాంగులతో కలసి బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. అందులో భాగంగానే వారికోసం ముఖ్యమం త్రి వికలాంగుల ఫించన్‌ను రూ.3116 నుండి 4116గా పెంచింది.దీంతో బీఆర్ఎస్ నాయకులు వికలాంగులతో కలసి ముఖ్యమంత్రి చిత్రపటానికి ఘనంగా క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వికలాంగులు ముఖ్యమంత్రికి వికలాంగులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్ యాదవ్,నాయకులు భాస్కర్‌రెడ్డి,అంజనేయులు,బీసు శ్రీనివాసులు, చల్మారెడ్డి,యుగేందర్‌రెడ్డి,రాధాకృష్ణ,సయ్యద్ జకీలతో పాటు వికలాంగ పెన్షనదారులు వెంకటేశ్,పరాజిత తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**కోయిల్‌కొండ, జూన్ 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో సిసి రోడ్డు పనులను గ్రామ ఎంపిటిసి రవికిరణ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి. కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిటిసి రవికిరణకుమార్‌రెడ్డి మాట్లాడుతూ జడ్పీ నిధులతో సిసి రోడ్డు పనులను వేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో అన్ని వార్డులలో మట్టిరోడ్లు కనపడకుండా సిసి రోడ్లను వేయడం జరగుతుందన్నారు. నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామన్నారు.కార్యక్రమంలో వార్డుసభ్యులు మణెమ్మ, బుడ్డప్ప, వీరమణి, వెంకట్‌రెడ్డి, రవి, యాదగిరి, శ్రీనివాస్, ప్రవీణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దళితులకు మూడెకరాల భూమి ఏమైంది..

## - బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కొప్పు భాషా

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్10, ప్రభాతవార్త :** సీఎం కేసీఆర్ దళితులకు హామీలు ఇవ్వడం తప్పా నెరవేర్చింది ఏమీ లేదని, మూడెకరాల భూ పంపిణీ ఏమైందని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జడ్చర్ల మున్సిపాలిటీ కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితబంధులో 30శాతం కమీషన్ తీసుకుంటున్నారని ఆరోపించారు. గ్రామంలో జరిగే అనేక కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న నిధులతోనే నడుస్తున్నాయని తెలిపారు. సీసీ రోడ్లు, రైతువేదికలు,డ్రైనేజీలు,శ్మశాన వాటికలు ఇలా ప్రతి దాంట్లో కేంద్రం నిధులు ఉన్నాయని పేర్కొన్నారు. భారత పార్లమెంట్‌లో అంబేద్కర్ చిత్రపటం పెట్టిన ఘనత నరేంద్ర మోడీది అన్నారు. ఎలక్షన్లు వస్తే తప్పా కేసీఆర్‌కు డబుల్ బెడ్రూం ఇండ్లు, పథకాలు గుర్తుకు రావా అని ప్రశ్నించారు. కేంద్రం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని, నిధులతో సహా గ్రామ స్థాయిలో కార్యకర్తలు ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొంగలి శ్రీకాంత్, అధికార ప్రతినిధి హరిబాబు, పట్టణాధ్యక్షుడు నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, జిల్లా అధికార ప్రతినిధి మధు, నవాబుపేట మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, బీజేవైఎం టౌన్ అధ్యక్షుడు నరేశ్, నాయకులు శివ, రాజు,అంజి,కుమార్, నాయక్,కిషన్ చైతన్య, మల్లేశ్, పవన్ పాల్గొన్నారు.

## జిల్లా సమీకృత భవనాన్ని పరిశీలించిన మంత్రి





జిల్లా సమీకృత భవనాన్ని పరిశీలిస్తున్న మంత్రి, అధికారులు, ప్రజాప్రతినిధులు

**గద్వాల ప్రతినిధి,జూన్ 10 ప్రభాతవార్త:** ఈనెల 12న రాష్ట్ర ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రారంభించనున్న సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం (ఐడిఓసి)లో ఏర్పాట్లు సత్వరం పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ అధి కారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి, ఎస్పీ నూతన భవనాలను మంత్రి పరిశీలించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిప్రారంభానికి సిద్దం చేయాలన్నారు. స్వాగత ఏర్పాట్లు, కలెక్టర్ ఛాంబర్, కాన్ఫరెన్స్‌హాల్ ఇతర విభాగాలలో ఏర్పాట్లను పరిశీలించారు.అలాగే ఎస్పీ కార్యాలయాన్ని మంత్రి పరిశీలించి అక్కడి విభాగాలను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ సరిత, కలెక్టర్ వల్లూరుక్రాంతి, జిల్లాఎస్పీసృజన, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఎంపీపీ మేఘారెడ్డి ఆర్థిక సాయం



అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేస్తున్న టీఎంఆర్ యువసేన నాయకులు

**పెద్దమందడి,జూన్10,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మద్దిగట్ల గ్రామంలో కావలి చిన్న కొండన్న అనారోగ్యానికి గురై శనివారం మృతి చెందాడు. గ్రామానికి చెందిన టీఎంఆర్ యువసేన నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఎంపీపీ మేఘారెడ్డి చిన్న కొండన్న మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. మృతుని ఆర్థిక పరిస్థితి గురించి టీఎంఆర్ యువసేన నాయకులు ఎంపీపీ మేఘారెడ్డికి వివరించడంతో తక్షణమే రూ.5వేలు పంపించారు. గ్రామానికి చెందిన టీఎంఆర్ యువసేన నాయకులు మృతుని ఇంటి దగ్గరికి వెళ్లి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు.

# దివ్యాంగులకు సర్కార్ అండ..

### - రూ.4116కు పెన్షన్ పెంచినందుకు హర్షం - ఊరూరా సీఎం కేసీఆర్ చిత్రపటాలకు వికలాంగుల క్షీరాభిషేకం



3వ వార్డులో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 10, ప్రభాతవార్త:** దివ్యాంగులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. ఇప్పటికే దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే అత్యధికంగా నెలకు రూ.3116 పెన్షన్ అందజేస్తుండగా తాజా మరోవెయ్యి రూపాయలు పెంచనున్నట్లు మొన్న మంచిర్యాలలో జరిగిన సభలో సీఎం కేసీఆర్ ప్రకటించారు. ముఖ్యమంత్రి నిర్ణయంతో దివ్యాంగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ చిత్రపటాలకు శనివారం జిల్లా వ్యాప్తంగా క్షీరాభిషేకం నిర్వహించారు. జడ్చర్ల మున్సిపాలిటీలోని 3వ వార్డు రాజీవ్ నగర్‌కాలనీలో సీఎం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కాలనీకి చెందిన ఎండీలాలు, హుస్సేన్ బీ దంపతుల కుమారులు మౌలాలి,నిరంజన్ ఇద్దరు వికలాంగులు కావడంతో పెంచిన రూ.1000 పెన్షన్‌తో కుటుంబం ఆర్థికంగా కొంతమేర నిలదిక్కుకుంటుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవిందర్, వార్డు కౌన్సిలర్ దేశవాళి సతీశ్‌ను వారి స్వగృహానికి ఆహ్వానించి సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం కాలనీవాసులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు సత్తయ్య,రవి, నిరంజన్,అబ్బర్ బీ, సైదమ్మ, నిరంజన్ బీ, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సంతాపం తెలిపిన మున్సిపల్ ఛైర్మన్



సంతాపం తెలుపుతున్న మున్సిపల్ ఛైర్మన్

**గద్వాల ప్రతినిధి,జూన్ 10 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని గంట వీధిలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మాజీ ఆప్కో డైరెక్టర్, సునిత గద్వాల శారీ హౌస్ యజమాని తిరుమల విజయులు శుక్రవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయాన్ని మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్‌కు తెలిసిన వెంటనే శనివారం వారి స్వగృహానికి వెళ్లి ఆయన పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఛైర్మన్ వెంట కౌన్సిలర్లు టి.శ్రీను, శ్రీమన్నారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జమాన్‌సింగ్, రవి తదితరులు ఉన్నారు.

## 11వ వార్డు రాంనగర్ కాలనీలో బోరు వేయించిన మంత్రి నిరంజన్‌రెడ్డి



రాంనగర్ కాలనీలో బోరు వేయిస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్,జూన్10,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఈనెల 7వ తేదీన రాంనగర్ కాలనీలో పర్యటించారు. ఇండస్ట్రియల్ జోన్‌గా ఉన్న రాంనగర్ కాలనీని రెసిడెన్షియల్ జోన్‌గా మారుస్తు ప్రభుత్వం జీవో జారీ చేయడంపై ఆయన ఆ వార్డు ప్రజల కోరిక మేరకు కాలనీలో పర్యటించారు. గ్రామస్తులు 7వ తేదీన మంత్రిని కాలనీలో బోరు వేయించాలని , నీటి సమస్య ఉందని కోరడంతో అదే రోజు ఆయన హామీ ఇస్తు వారం రోజుల్లో బోరు వేయిస్తానని కాలనీవాసులతో హామీ ఇచ్చారు. శనివారం అయ్యప్ప టెంపుల్‌కు వెళ్లే మార్గంలో ఆర్చ్ దగ్గర బోరు వేయించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మంత్రి నిరంజన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్, వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్ లకు హెచ్‌ఎంటీవీ రిపోర్టర్ నాగేష్ యాదవ్ ,కాలనీవాసులు నందిమల్ల సుబ్బు, తిరుపతయ్య యాదవ్, సురేష్, శ్రీను, నరేష్, యాదగిరి, మన్యంకొండ యాదవ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ధ్యానంతో ఆరోగ్యవంతమైన జీవితం



మాట్లాడుతున్న పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయరెడ్డి

**చిన్నంబావి,జూన్10,ప్రభాతవార్త:** ధ్యానం ద్వారా ఆరోగ్యం ప్రశాంతమైన జీవితం లభిస్తుందని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయ రెడ్డి, ధ్యాన ప్రచార కర్త గుండం తిరుపతయ్య అన్నారు. తలనొప్పి నుండి క్యాన్సర్ వరకు ఉండే రోగాలు తగ్గుతాయని వారన్నారు. శనివారం నాడు వెలగొండ, మియాపూర్, గడ్డబస్వాపూర్, బెక్కెం గ్రామంలో ప్రజలకు ధ్యానంపై అవగాహన కల్పించారు. గుండె జబ్బులు కిడ్నీ సంబంధిత బీపీ షుగర్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా ధ్యానం చేయాలని ప్రజలకు సూచించారు. నిత్య జీవితంలో ఎదుర్కొనే మానసిక ఒత్తిడి నుండి ధ్యానం ద్వారా బయటపడతామని వారన్నారు. తలనొప్పి నుండి క్యాన్సర్ వరకు రోగాలను నయం చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ సంస్థ సభ్యులు గుండం శైలజ, వెంకటలక్ష్మి,శోభిత, లలిత,విజయ్ కుమార్ పాల్గొన్నారు.

### తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా

# తెలంగాణ సంక్షేమ సంబరాలు

### - రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య



**వీపనగండ్ల,జూన్10,ప్రభాతవార్త:** తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో శుక్రవారం తెలంగాణ సంక్షేమ సంబరాల కార్యక్రమం నిర్వహించారు. మండల రైతుబంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ ఆలోచనలతో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సహకారంతో మండల కేంద్రంలో సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందేటట్టుగా అమలు పరుచుకున్నామని వారన్నారు. వివరాల్లోకి వెళితే తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని అందులో భాగంగానే ఆడబిడ్డలు తల్లిదండ్రులకు భారం కాకూడదని ఉద్దేశ్యంతో కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం, స్వయానా రైతు అయిన కేసీఆర్ రైతు కష్టాలను తెలుసుకుని రైతులకు రైతుబంధు, రైతుబంధు సంక్షేమ పథకాలు ప్రైవేటు ఆసుపత్రుల్లో గర్భిణీ స్త్రీల కాన్పు కోసం డబ్బులు ఖర్చు చేసుకుంటున్నారని ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగేటట్టుగా కేసీఆర్‌కిట్టు సంక్షేమ పథకం,అదే విధంగా దళితులందరినీ ఆర్థికంగా ముందుకు తీసుకురావాలని కేసీఆర్ సంకలనపంతో దళితబంధు సంక్షేమ పథకం, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో గురుకుల విద్యాలయాలు, వ్యవసాయానికి 24 గంటలు కరెంటు, కుల వృత్తులను ఆదుకోవాలని ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని బీసీలకు గొర్రెల పంపిణీ, లక్ష రూపాయల లోన్ సౌకర్యం కల్పిస్తు ఈ మధ్యనే ఉత్తర్వులు ఇచ్చారని వారు తెలిపారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సహకారంతో మండలంలోని ప్రతి పేదవారికి అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని వారు సంతోషం వ్యక్తం చేశారు.

## పంటపొలాలకు దూరంగా డంపింగ్ యార్డు

### - ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశంలో స్థల మార్పు



పనులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్10, ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీకి చెందిన చెత్త సేకరణ మొత్తం కావేరమ్మపేటలోని డంపింగ్ యార్డులో వేస్తున్న కారణంగా పంటపొలాలకు ఇబ్బందులు అవుతున్న నేపథ్యంలో విషయాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చెత్తనువేరే చోట డంప్‌చేయాలని ఆదేశించారు. మున్సి పాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఉన్న డంపింగ్ యార్డు వద్ద పంట పొలాలకు చెత్త వెళ్లకుండా చర్యలు తీసుకున్నారు. దగ్గరలో ఉన్న ప్రభుత్వ స్థలంలో చెత్తడంప్ చేయడానికి అనుగుణంగా హిటాచీతో కలిసి పనులు చేయించారు. ఈమేరకు కౌన్సిలర్ బుక్క మహేశ్, బీఆర్ఎస్ నాయకుడు దోరెపల్లి రవీందర్‌తో కలిసి పనులు దగ్గరుండి చేయించారు.

# ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దివ్యాంగులు

**మూసాపేట,జూన్ 10 ప్రభాతవార్త:** మూసాపేట మండల కేంద్రంలోని ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి దివ్యాంగులు క్షీరాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మంచిర్యాల బహిరంగ సభలో వికలాంగుల పెన్షన్ రూ. 3116, వచ్చేనెల నుండి రూ. 4116 ఇస్తామని ప్రకటించినందున మండలంలోని అన్ని గ్రామాల నుంచి వికలాంగుల పెన్షన్‌దారులు మూసాపేటలోని ఆదర్శ ఆవరణలో చేరుకుని ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వికలాంగులందరము ప్రభుత్వానికి మద్దతుగా ఉంటామని నినాదాలు చేస్తూ కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మినరసింహయాదవ్, గుపని కొండయ్య,వివిధ గ్రామాలకు చెందిన వికలాంగులు పాల్గొన్నారు.

**మహ్మదాబాద్,జూన్ 10 ప్రభాతవార్త:** ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఉమ్మడి గండీడ్ మండల అధ్యక్షుడు హిరకారి వెంకటేష్ మహ్మదాబాద్ మండలంలోని గాంధి విగ్రహం దగ్గర ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాలకు 15 కులాలకు ప్రతి కుటుంబానికి లక్ష ఊపాయలు ప్రకటించినందుకు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆరకటిక సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ కెసిఆర్ ఆరెకటికలకు లక్ష రూపాయల పథకం ఇవ్వడం వల్ల వ్యాపారం నిమిత్తం వారికి కొంత ఆసరాగా ఉంటుందని దీనికోసం ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కులం సర్టిఫికెట్, ఆదాయం సర్టిఫికెట్, పాస్‌పోర్టు సైజ్ ఫోటో పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ ఇవన్ని జతపరిచి ఈనెల 20 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మహేందర్‌జీ, శ్రీనివాస్, భీమాజీ, రాజు,పాండుయాదవ్, జి. నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## యోగేంద్రజీకి ఆచరణలు స్ఫూర్తిగా తీసుకోవాలి



యోగేంద్రజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సంస్కారభారతి సభ్యులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 10, ప్రభాతవార్త:** జాతీయ సంస్కార భారతి వ్యవస్థాపకుడు,పద్మశ్రీ అవార్డు గ్రహీత యోగేద్ర జీ వర్ధంతిని జడ్చర్ల పట్టణంలోని శనివారం నిర్వహించారు. ఈమేరకు సంస్కార భారతి సభ్యులు యోగేంద్ర జి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఒక నిమిషం మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. దేశంలో కళలను, సంస్కృతికి వెలుగులోకి తీసుకురావడానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థుల్లో దేశభక్తిని సంస్కృతి సంప్రదాయాలను దేశ సమైఖ్యతను పెంపొందించడానికి ఎన్నో ప్రదర్శనలు నిర్వహించారని గుర్తు చేశారు.ఆయన ఆచరణలు స్ఫూర్తిగా తీసుకొని కళల సంరక్షణకు తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో సంస్కార భారతి సభ్యులు జైపాల్‌రెడ్డి, గోనెల రాధాకృష్ణ, గోపాల్‌గౌడ్,ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షురాలు బాలమణి, , సుమతి, మౌనిక, దీక్షిత, హరిప్రియ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గొంగళ్ల రంజిత్‌కుమార్ జన్మదినోత్సవం

**గద్వాల ప్రతినిధి,జూన్ 10 ప్రభాతవార్త:** పట్టణంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితిజిల్లా కార్యాలయంలోని నడిగడ్డ ముద్దుబిడ్డ గొంగళ్ల రంజితకుమార్ జన్మదిన వేడుకలను ధరూర్ మండల కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్లరంజిత్‌కుమార్ సతీమణి సాహితీ, జిల్లా నాయకురాలు రేణుకహాజరై కేక్‌కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గద్వాల మండల కమిటి నాయకులు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీ కళ్యాణలక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవస్థానం ట్రస్టులో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రంజిత్ కుమార్ సతీమణి సాహితీ మాట్లాడుతూ ఈ నడిగడ్డ ప్రాంతంలో బహుజన నాయకుడు రంజిత్‌కుమార్ బహుజన నాయకత్వాన్ని నిలబెట్టడం కోసం అహర్నిలు కృషి చేస్తూ ఎల్లవేళలా ప్రజల సమస్యలపై పోరాడుతూ ప్రజాస్వామ్య బద్దంగా నీతి, నిజాయితీ, నిక్కచ్చితో ఉన్నారన్నారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు ఆలూరు వెంకట్రాములు,ధరూర్ మండలఅధ్యక్షుడు నెట్టెంపాడు,గోవిందు, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, గట్టు మండల ఉపాధ్యక్షులు దయాకర్, నాయకులు శ్రీనివాస్ యాదవ్, జగదీష్,డానియల్, ఆంజనేయులు, ఉపేంద్ర,రాము, వెంకటేష్, రామకృష్ణ పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న రంజిత్‌కుమార్ సతీమణి

### విజయవంతంగా ముగిసిన ప్రభుత్వ పాఠశాలల

## విద్యార్థుల సమ్మర్ క్యాంప్

**ఉట్కూర్,జూన్ 10 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ఈ వేసవి సెలవుల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమం ఎంపియుపిఎస్ నిడుగుర్తి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ యశోదమ్మ హాజరై కొద్ది రోజులలో ప్రారంభం కాబోతున్న విద్యా సంవత్సరం గురించి విద్యార్థులకు ముఖ్య సూచనలు చేశారు. అలాగే ఇటువంటి గొప్ప కార్యక్రమాన్నివేసవిలో విద్యార్థులు సమయం సద్వినియోగం అయ్యేలా చొరవ చూపిన కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఇన్ని రోజులు వాలంటీర్‌గా ఉండి విద్యార్థులకు అభ్యసనంలో సహకరించిన వాలంటీర్లు నర్సింలు, సోనీ కూడా ధన్యవాదాలు అన్నారు.



మాట్లాడుతున్న గ్రామ సర్పంచ్ యశోదమ్మ

# పురపాలక పరిపాలన ఆమోఘం...

### ● మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం



**కల్వకుర్తి, జూన్ 10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా తెలంగాణ సుపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం అధ్యక్షతన పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం మాటాడుతూ పట్టణ ప్రజలకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాక ముందు ప్రజలు ప్రభుత్వ సేవలు అరకొరగా ఉన్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అన్ని ప్రభుత్వ సేవలు ఆన్‌లైన్ ద్వారా ప్రజలకు అతి చేరువలో ప్రజలకు త్వరితగతిన పరిష్కారమవుతుందన్నారు. అలాగే పట్టణ పరిధిలో మంచినీటి సరఫరా అద్భుతంగా ఉందన్నారు. రోడ్లు, భవనాలు మరియు పట్టణ పార్కులు నా బూతో భవిష్యత్తు అనే విధంగా ఉన్నాయని, అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పురపాలక మంత్రి కేటీఆర్ల సారథ్యంలో అనేక రకాల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మున్సిపల్ పరిధిలో చేపడుతున్న పనులకు ప్రజలు సహాయ సహకారాలు అవసరమన్నారు. కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమయ్యే సర్వీసులు అనగా భవన నిర్మాణ అనుమతులు, సెల్ఫ్ అసిస్‌మెంట్లు, ట్రేడ్ లైసెన్స్, సర్టిఫికెట్స్, జనన మరణ ధృవీకరణ పత్రాలవంటివి త్వరితగతిన ఆలస్యం కాకుండా అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాజేష్‌కుమార్, ఏఈ శివకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీకాంత్, ఖాదర్, మహిళా సంఘాల సభ్యులు, ఆర్పీలు, ఆశా వర్కర్లు, ఎల్‌టీపీలు, తదితరులు ఉన్నారు.

## స్వర్గీయ పుట్టపాగ మహేంద్రనాథ్ ఆశయాలను కొనసాగించాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 10 ప్రభాతవార్త:** స్వర్గీయ మాజీ మంత్రి పుట్టపాగ మహేంద్రనాథ్ ఆశయ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కొనసాగించాలని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. స్వర్గీయ పుట్టపాగ మహేంద్రనాథ్ జయంతిని పురస్కరించుకొని తిమ్మాజిపేట మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి దోహదం చేశారని, ఆయన అడుగు జాడల్లో నడిచి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

## ఆరు గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధుల కేటాయింపు

### - సర్పంచులకు ప్రొసీడింగ్స్ అందజేసిన ఎంపీపీ మేఘారెడ్డి



సర్పంచులకు ప్రొసీడింగ్స్ అందజేస్తున్న ఎంపీపీ మేఘారెడ్డి


**పెద్దమందడి, జూన్10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆరు గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం ద్వారా ఆరు లక్షల నిధులను కేటాయించడం జరిగిందని ఎంపీపీ మేఘారెడ్డి తెలిపారు. గత ఏడాది నవంబర్ 26వ తేదీన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఈ నిధులకు సంబంధించిన కేటాయింపులు జరిగినట్లు ఎంపీపీ మేఘారెడ్డి తెలిపారు. బుగ్గపల్లి తండాలో గ్రామ పంచాయతీ రిపేర్‌కు లక్ష రూపాయలు, పామిరెడ్డిపల్లి ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి లక్ష రూపాయలు, ముందరితండాలో సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి లక్ష రూపాయలు, పామిరెడ్డిపల్లి సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి మరో లక్ష రూపాయలు, చీకిరిచెట్టుతండా లో సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి లక్ష రూపాయలు, గట్ల ఖానాపురం స్కూల్ తండాలో సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి లక్ష రూపాయలుకేటాయించినట్లు మండలపరిషత్ అధ్యక్షులు మేఘారెడ్డి తెలిపారు. ఈ నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్ ఉత్తర్వులను శనివారం ఆయా గ్రామాల సర్పంచులునాయకులకు ఎంపీపీ అందజేశారు. కష్టకాలంలో నిధులను కేటాయించి గ్రామ అభివృద్ధికి సహకరించిన ఎంపీపీ మేఘారెడ్డికి సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు.

## మానసిక వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**వీపనగండ్ల, జూన్10, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. మానసిక వైద్య పరంగా చాలా మంది ప్రజలు, చిన్న పిల్లలు ఈ రోజుల్లో ఇబ్బంది పడుతున్నారని, వారి కోసం వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 13వ తేదీన మానసిక వైద్య శిబిరం ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. చిన్న పిల్లల్లో మొబైల్ వాడకం ఎక్కువగా ఉండడం వల్ల వారు మానసికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని , తల్లిదండ్రులు చిన్న పిల్లలకు మొబైల్ అలవాటు చేయరాదని అన్నారు. చిన్న పిల్లలు అన్నం తినేటప్పుడు టీవీ, మొబైల్ చూపించరాదని, మంచి చరిత్ర కథలు చెప్పాలని చిన్న పిల్లలు ఏకాగ్రతతో ఇష్టంగా అన్నం తింటారని ఆయన తెలిపారు.

## గ్రూప్-1 పరీక్షకు భారీ బందోబస్తు

### - మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 10, ప్రభాతవార్త :** గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ తెలిపారు. ఆదివారం నిర్వహించే పరీక్షకు మహబూబ్‌నగర్ పట్టణంలో 34 పరీక్షా కేంద్రాలను 8రూట్లుగా విభజించి 145 మంది సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు పరీక్షా కేంద్రం వద్ద సీసీ నిఘా ఉంటుందని, కేంద్రానికి అభ్యర్థులు ముందుగానే చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు అభ్యర్థులు నడుచుకోవాలని చెప్పారు.

## నేడు శిల్పారామంలో సమ్మేళనాలు

### - మహబూబ్‌నగర్ కలెక్టర్ జి రవినాయక్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహబూబ్‌నగర్‌లోని శిల్పారామంలో మధ్యాహ్నం 3గంటలనుంచి సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ జి రవినాయక్ తెలిపారు. తెలంగాణ అస్థిత్వం, తెలంగాణ ప్రగతి అనే అంశంపై నిర్వహిస్తున్న కవి సమ్మేళనానికి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి, ఎంపీమన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లుఇతర ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. కవులుతదనంతరంతెలంగాణ ప్రగతిపైకవితలు చదివి వినిపిస్తారని తెలిపారు.

## ధ్వజస్థంభ ప్రతిష్టాపన

### పాల్గొన్న కెఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ



**గండీడ్, జూన్ 10 ప్రభాతవార్త :** పరిగి నియోజకవర్గం, గండీడ్ మండలం, పంచాగల్ తండాలో శ్రీఆంజనేయస్వామి, ధ్వజస్తంభ ప్రతిష్టాపనకు కెఎస్ ఆర్ ట్రస్టు వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గిరమోని శ్రీనివాస్, మండలఅధ్యక్షులు ప్రభునాయక్, గ్రామ సర్పంచ్ రాజునాయక్, బూత్ అధ్యక్షులుప్రవీణ్, దోమజిహెచ్ఎం పురందాస్, వార్డు మెంబర్ లలితాబాయి, అభిషేక్, పాండు, శ్రీను, శుభం, ఐనాపూర్ నర్సిులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**వనపర్తి ప్రతినిధి, జూన్10, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా రాజపేట గ్రామానికి సమీపాన గల తెలంగాణ గిరిజన (బాలుర) సంక్షేమ గురుకుల కళాశాలలో ఎంపీసీ, బైపీసీ కోర్సులలో ప్రవేశానికై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. తిరుపతయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 సం.లో 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులందరూ ఆన్‌లైన్ ద్వారా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టీజీటీడబ్ల్యూగురుకులం.తెలంగాణ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా రూ.100 రుసుము చెల్లించి ఈనెల 15వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరింత సమాచారం కోసం 9441161156, 9491064525 నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## ముగిసిన సమ్మర్ క్యాంప్

**ఉట్కూర్, జూన్ 10 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ఈ వేసవి సెలవుల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమం ఎంపియుపిఎస్ నిడుగుర్తి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ యశోదమ్మ హాజరై కొద్ది రోజులలో ప్రారంభం కాబోతున్న విద్యా సంవత్సరం గురించి విద్యార్థులకు ముఖ్య సూచనలు చేశారు. అలాగే ఇటువంటి గొప్ప కార్యక్రమాన్నివేసవిలో విద్యార్థులు సమయం సద్వినియోగం అయ్యేలా చొరవ చూపిన కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఇన్ని రోజులు వాలంటీర్‌గా ఉండి విద్యార్థులకు అభ్యసనంలో సహకరించిన వాలంటీర్లు నర్సిులు, సోనీ కూడా ధన్యవాదాలు అన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎంపిడిఓ

### ● తప్పిపోయిన వృద్ధురాలిని 20 ఏళ్ల తర్వాత ఇంటికి చేర్చిన ఎంపిడిఓ శ్రీధర్



గ్రామానికి చేరిన వృద్ధురాలు

**మక్తల్, జూన్ 10 ప్రభాతవార్త:** మక్తల్ ఎంపిడిఓ శ్రీధర్ శనివారం తన మానవత్వాన్ని చాటుకున్నారు. గత 20 ఏళ్లక్రితం మతి స్థిమితం లేక ఇంటినుండి వెళ్లిపోయి, పూటకు తిండి లేక దిక్కుతోచని స్థితిలో ఉన్న 80 ఏళ్ల వృద్ధురాలిని శనివారం తిరిగి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చి ఆ కుటుంబంలో ఆనందాన్ని నింపారు. మండలంలోని గుడిబండ్ల గ్రామానికి చెందిన బందెలి కొండమ్మ (85) గత 20 ఏళ్లక్రితం మతిస్థిమితం లేక ఇంటి నుండి ఎక్కడికో వెళ్లిపోయింది. ఆమెకోసం ఇద్దరు కుమారులు చాలాచోట్ల వెతికినప్పటికి ఫలితం లేకపోవడంతో కొండమ్మ మృతి చెంది ఉంటుందని భావించారు. శనివారం ఉదయం మహబూబ్‌నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీలో నివాసం ఉండే ఎంపిడిఓ శ్రీధర్ విధి నిర్వహణ కోసం ఇంట్లో నుండి బయటకు వస్తున్న సమయంలో అక్కడ అచేతనంగా పడి ఉన్న కొండమ్మను చూసి ఎంపిడిఓ శ్రీధర్ హృదయం చలించిపోయింది. వెంటనే తన భార్య ఉమాదేవితో పాటు కుటుంబ సభ్యులను పిలిచి కొండమ్మకు సపర్యలు చేసి, ఆమెకు కడుపునిండా టిఫిన్ పెట్టడంతో ఆమె కోలుకుని తన వివరాలను తెలిపింది. కొండమ్మను గుర్తుపట్టిన బంధువులు, గ్రామస్తులు ఆమెను తమ చెంతకు చేర్చిన ఎంపిడిఓకు కృతజ్ఞతలు తెలిపారు. కొండమ్మ కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లో నివాసం ఉంటారని, త్వరలోనే వారిని గ్రామానికి పిలిపించి కొండమ్మను వారి దగ్గరికి చేరుస్తామని గ్రామస్తులు నర్సిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. 20 ఏళ్ల తర్వాత తిరిగి రావడంతో బంధువులు, గ్రామస్తులు ఆమెను చూసేందుకు ఆసక్తిని కనబరిచారు.

## సిఎం పర్యటన రూట్ మ్యాప్‌ను పరిశీలించిన డిఐజి



సీఎం పర్యటన రూట్‌మ్యాప్‌ను పరిశీలిస్తున్న డిఐజి

**గద్వాల ప్రతినిధి, జూన్ 10 ప్రభాతవార్త :** ఈనెల 12వ తేదీ సోమవారం జిల్లా కేంద్రంలోని ఐడిఓసి బిల్డింగ్, జిల్లా పోలీస్ కార్యాలయం, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు వస్తున్న సందర్భంగా జోగులాంబ జోన్ డిఐజి ఎల్ఎస్ చౌహాన్, జిల్లా ఎస్పీ కె.సృజనతో కలిసి ముఖ్యమంత్రి పర్యటన రూట్ మ్యాప్‌ను జిల్లా పోలీస్ కార్యాలయంను పరిశీలించారు. అందులో భాగంగా నూతన జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయ ప్రారంభోత్సవానికి సంబంధించి జిల్లా కాంట్రాక్టర్లకు తగు సూచనలు చేశారు. అనంతరం హెలిప్యాడ్‌ను బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని, పబ్లిక్ మీటింగ్ సభాస్థలాన్ని, వాహనాలపార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. కార్యక్రమంలో డీఎస్పీ ఎన్‌సిహెచ్ రంగస్వామి, ఎస్బీ ఇన్స్‌పెక్టర్ శివకుమార్, గద్వాల సిఐ చంద్రశేఖర్, అలంపూర్ సిఐ శ్రీనివాస్, కాంట్రాక్టర్‌లు, పోలీస్ హౌసింగ్ ఇంజనీర్లు, శాంతినగర్ సిఐ శివశంకర్, ఎస్సైలు వెంకటస్వామి, కురుమయ్య, గోకారి పాల్గొన్నారు.

## వైభవంగా ప్రతిష్ట మహోత్సవ పూజలు ప్రారంభం



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట, జూన్ 10 ప్రభాతవార్త:** ఉమ్మడి మండలంలోని ముచ్చింతల గ్రామంలో బొడ్రాయి, గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాల పూజలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు జరిపించారు. ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ హరిత హర్షవర్ధన్‌రెడ్డిలు పాల్గొని పూజలు జరిపించారు. ఆదివారం బొడ్రాయి, గ్రామ దేవతల విగ్రహాల ఊరేగింపు, సోమవారం తెల్లవారుజాము నుంచి గ్రామ దేవతలు, బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవాలు జరగనున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ మహోత్సవం సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం సంతరించుకుంది. గ్రామ దేవతలు, బొడ్రాయి విగ్రహాల ప్రతిష్టకు గ్రామస్తులు తమ బంధువులు రావడంతో గ్రామంలో కోలాహలం నెలకొంది.

## సీనియర్లు పార్టీకి సమయమివ్వాలి: బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు



మాట్లాడుతున్న బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 10, ప్రభాతవార్త:** పార్టీ బలోపేతానికి సీనియక్ నాయకులు, కార్యకర్తలు సమయం ఇవ్వాలని బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా బీజేపీ కార్యాలయంలో పూర్వపు బీజేపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనుభవాలను అందిపుచ్చుకొని కొత్తతరం నాయకత్వంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుక సాగాలని పిలుపునిచ్చారు. అందరి ఆశయాలు నెరవేరే సమయం దగ్గరలోనే ఉందని, ఇందుకుగానూ కొత్తతరం నాయకత్వంలో పని చేస్తున్న పార్టీ కార్యకర్తలకు నాయకులకు క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీనియర్లు సమయం ఇచ్చి పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి, సీనియర్ నాయకుడు పీ చంద్రశేఖర్, ఎన్‌పీ వెకటేశం, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంజయ్యపాల్గొన్నారు.

## జిల్లా టీడీపీ కార్యాలయంలో ఘనంగా పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల, నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**వనపర్తి టౌన్, జూన్10, ప్రభాతవార్త:** తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షుడు బి.రాములు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి , హిందుపురం ఎమ్మెల్యే యువరత్న నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను శనివారం రావుల, బాలయ్య బాబు అభిమానులు కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుధాకర్ నాయుడు, వనపర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిమల్ల అశోక్, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి నందిమల్ల శారద, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మహమ్మద్ దస్తగిరి, ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు టీడీపీ గౌస్, హోటల్ బలరాం, బాలు నాయుడు, మహమ్మద్ వహీద్, ఆటో యూనియన్ నాయకులు కొత్త గొల్ల శంకర్ యాదవ్, అనిల్ కుమార్, బాలరాజు, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

### -ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి



**కల్వకుర్తి, జూన్10 ప్రభాతవార్త:** క్రీడాకారులు ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలకు ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల పట్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉండే యువకులు ఉన్నత శిఖరాలను అవరోధించాలని, క్రీడల వల్ల మానసిక ఉల్లాసాన్ని పొందుతారని, క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. ఓడిపోయిన వారు కృంగిపోకుండా మరింత శిక్షణ పొంది రాణించాలన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు, ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



**కల్వకుర్తి, జూన్ 10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో వికలాంగులకు పెన్షన్ పెంచినందుకు మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో శనివారం వికలాంగులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ దివ్యాంగులకు ఇస్తున్న పెన్షన్ రూ.1000లు పెంచుతూ సీఎం కేసీఆర్ కీలక ప్రకటన చేశారని, ఇప్పటి వరకు దివ్యాంగులకు రూ.3,116లు పెన్షన్ ఇస్తుండేవారని, దానిని రూ.4116లకు పెంచుతున్నట్లు శుక్రవారం మంచిర్యాల బహిరంగ సభలో ప్రకటించడం హర్షనీయమన్నారు. ఈ పెన్షన్ వచ్చే నెల నుంచి అమలులోకి వస్తుందన్నారు. అలాగే వికలాంగుల సంఘం నాయకులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మాకు వెయ్యి రూ॥లు పెన్షన్ పెంచడం సంతోషకరంగా ఉందన్నారు. వికలాంగుల పట్ల సీఎం కేసీఆర్ చూపించిన ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్, ఖాదర్, నాగేష్, మహిళా సంఘం సభ్యులు, వికలాంగులు తదితరులు ఉన్నారు.

## యువత రాజకీయంగా ఎదగడానికి ఎన్ఎస్‌యుఐ చక్కటి వేదిక

### - మాజీ మంత్రి చిన్నారెడ్డి



మాట్లాడుతున్న మాజీ మంత్రి చిన్నారెడ్డి

**వనపర్తి టౌన్, జూన్10, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి మాజీ మంత్రి చిన్నారెడ్డి , ఎన్ఎసయుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరు వెంకట్ ముఖ్య అతిథులుగా హాజరై జిల్లా, మండలాల, పట్టణ కమిటీ పనితీరును పర్యవేక్షించారు. అనంతరం రాబోయే ఎన్నికలకుఎన్ఎస్‌యుఐ నాయకులుక్రియాశీలకంగా పని చేయాలని సూచించారు. రాజీవ్ గాంధీ క్విజ్ కాంపిటీషన్ గురించి జాగృతి స్కాలర్స్ జూనియర్ కళాశాలలు విద్యార్థులతో ముఖాముఖీగా మాట్లాడి కాంపిటీషన్ విధి విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ, మండల అధ్యక్షులు , కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ మహిళా సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో కేంద్ర వాణిజ్య భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండేకు స్వాగత సన్మానం



**కల్వకుర్తి, జూన్ 10 ప్రభాతవార్త:** కల్వకుర్తి బీజేపీ పార్టీ కార్యాలయానికి కేంద్రమంత్రి మహేంద్ర పాండే మార్గమధ్యంలో వెళ్తూ కాసేపు బీజేపీ నాయకులను కార్యకర్తలను పలుకరించారు మాజీ జాతీయా బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి కార్యకర్తలకు కలిసి మంత్రి సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర వాణిజ్య భారీ పరిశ్రమల శాఖ మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను మరింత వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాబోయే సార్వత్రిక ఎన్నికలకు కార్యకర్తలు అందరు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృంగారు శృతి, నాయకులునీరుకంటి రాఘవేందర్‌గౌడ్, దుర్గప్రసాద్, అభిలాష్‌రెడ్డి, రవిగౌడ్, సురేందర్‌గౌడ్, విజయ్, శ్యాంసుందర్, పర్వతాలు, సంపతి శేఖర్‌రెడ్డి, శివాజీ, లక్ష్మి, నరసింహ, సుమన్, లాలుయాదవ్ తదితరులు ఉన్నారు.

## స్వర్గీయ పుట్టపాగ మహేంద్రనాథ్ ఆశయాలను కొనసాగించాలి



మహేంద్రనాథ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 10 ప్రభాతవార్త:** స్వర్గీయ మాజీ మంత్రి పుట్టపాగ మహేంద్రనాథ్ ఆశయ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కొనసాగించాలని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. స్వర్గీయ పుట్టపాగ మహేంద్రనాథ్ జయంతిని పురస్కరించుకొని తిమ్మాజిపేట మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి దోహదం చేశారని, ఆయన అడుగు జాడల్లో నడిచి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

## 32వ రోజుకు చేరిన రిలే దీక్ష

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 10 ప్రభాతవార్త:** నారాయణపేట మండలం పెద్ద గ్రామమైన కోటకొండను మండల కేంద్రంగా ప్రకటించాలని గత 30 రోజులుగా రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి స్పందించకపోవడం అంటే ఈ చుట్టుపక్కల ప్రజా ఆకాంక్షలను, ప్రజల కోరికలను పాలకులు నెరవేరుస్తున్నారో అర్థం అవుతుందన్నారు. ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అనుకుంటే నారాయణపేట నియోజకవర్గంలో మూడు మండలా లను ప్రకటించవచ్చు. కాని ఆయన ఇవేవీ పట్టించుకోకుండా ఏదో తెలంగాణ అభివృద్ధి చేశాం అని చెప్పుకుంటూ దశాబ్ది ఉత్సవాల పేరుతో చుట్టుపక్కల ప్రజల ఆకాంక్షలను, కోరికలను పట్టించుకోకుండా వ్యవహరించడం అంటే ఆ ప్రజానీకాన్ని మోసం చేయడమే అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్త మండ లాల ఏర్పాట్ల ప్రక్రియలో ఎక్కడ తీర్మాణాలు చేసుకున్నట్లుగా లేదు. కానీ మన ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మండలాలు కావలంటే తీర్మాణాలు తీసుకురావాలని కొత్త మెలికలు పెడుతున్నారు. కానీ మండలాలు ఏర్పడిన ఎక్కడ కూడఇలాంటి మెలికలులేవు. ఇక్కడ మాత్రంఈయన కొత్త మెలికలు పెడుతు న్నారు. కొడంగల్ ఎమ్మెల్యే రెండు మండలాలను ఏర్పాటు చేస్తున్నారు. పక్కన ఎమ్మెల్యే కూడా ఒక మండలం ఏర్పాటు చేసుకున్నారు. కానీ మన ఎమ్మెల్యే మాత్రం ఇక్కడ అన్ని అర్హతలు ఉన్న గ్రామాలను మండలాలుగా ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ దీక్షలో మండల కో కన్వీనర్ ఎడ్ల రాజు, ప్రవీణ్, బాలప్ప, నరసింహులు, వెంకట్‌రాములు, లక్ష్మారెడ్డి, సలీం, హాజీ, భీమేష్, మంగలి హనుమంతు, తిరుపతినాయక్ టీచర్, ఇస్మాయిల్, 22 మంది విద్యార్థులు కూర్చున్నారు.

## సిఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

**అడ్డాకుల, జూన్10, ప్రభాతవార్త:** దివ్యాంగుల జీవితాలతో వెలుగులు నింపుతు దివానయంగులైన వికలాంగుల జీవితాలకు ఆసరాగా నిలుస్తు వెలుగులు నింపే ందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ 3116 రూపాయలు ఉన్న పెన్షన్‌ను 4116 రూపాయలు పెంచుతు తీసుకున్న నిర్ణయానికి అడ్డాకల్ మండల కేంద్ర ంలో మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో దివ్యాంగులకు పెన్షన్ పెంచి నందుకు వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ నాగార్జున రెడ్డి, మండల నాయకులు హాజరై సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగాఎంపీపీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ... వికలాంగులకు పెన్షన్ పెంచి వారి జీవితాలలో మనోధైర్యం పెంపొం దిస్తు వికలాంగుల జీవి తాలకు తోడుగా నిలిచిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్య క్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు మద్దూరి చంద్ర మోహన్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఖాజా గోరి, కందూరు దేవస్థానం కమిటీ చైర్మన్ రమేష్‌గౌడ్, గ్రామరైతు కోఆర్డినేటర్ బొడ్డు రమేష్, యువకులు కుమ్మరి శ్రీను, వెంకటేష్, మనోహర్, రమేష్ మండలంలోని దివ్యాంగులు రాజు, అంజనమ్మ, మణెమ్మ, వెంకటన్న, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.